ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 279
పేజీలు : 5 వెల రూ. 2/-
సోమవారం
10 నవంబర్ 2025
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## డబ్బులు ఊరికే రావు..
## పెట్టుబడులు పెట్టే ముందు జాగ్రత్త: సీపీ సజ్జనార్



ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
రోజూ రూ.కోట్ల విలువైన సైబర్ నేరాలు జరుగుతున్నాయని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. సిటీ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడుల పేరుతో చాలా యాప్‌ల్లో బాధితులు మోసపోతున్నారని పేర్కొన్నారు. డబ్బులు ఊరికే రావని.. పెట్టుబడులు పెట్టే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీకే ఫైల్స్ వల్ల కూడా మోసాలు జరుగుతున్నాయని వివరించారు. సైబర్ నేరాల్లో డబ్బు నష్టపోయిన వెంటనే బాధితులు 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ నుంచి అవమానకరంగా బయటకు పంపారు: కవిత

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



భారత రాష్ట్ర సమితితో (బీఆర్ఎస్) రాజకీయంగా తనకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హనుమకొండలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్ నుంచి అవమానకరంగా నన్ను బయటకు పంపారు. నిజంగా నేను తప్పు చేసి ఉంటే నోటీసు అయినా ఇవ్వాల్సింది. ఏదీ అడగకుండా సస్పెండ్ చేశారు. పార్టీలో ఉన్నప్పుడు ప్రొటోకాల్ పేరుతో నన్ను నిజా మాబాద్‌కే పరిమితం చేశారు. ఆపార్టీతో ప్రస్తుతం నాకెలాంటి సంబంధం లేదు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు. అధికారం శాశ్వతం అనుకున్న వాళ్లని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. పాలకపక్షం, ప్రతిపక్షాలు జూబ్లీహిల్స్ ప్రచారంలో మునిగిపోయాయి. ప్రస్తుతం ప్రజా సమస్యలపైనే పోరాడతా. రాజ కీయం కచ్చితంగా చేస్తా. ఆడపిల్లలు తలచుకుంటే రాజకీయాలు ఎలా చేస్తారో చేసి చూపిస్తా' అని కవిత

# 2034 వరకూ మాదే అధికారం

- అన్ని రంగాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలం..
- కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతివ్వలేదు
- భాజపాకు డిపాజిట్ వస్తే దేశం మొత్తం గెలిచినట్లే
- 'మీట్ ది ప్రెస్'లో సీఎం రేవంత్..



ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.
"జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు తమదైన ముద్ర వేశారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయి.

**అన్ని రంగాల్లోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలం..**
ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను *మిగతా 2లో..*

## గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోంది..

- తల్లి సంచలన వ్యాఖ్యలు

2 లో



## పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా..?

- రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్
- రేవంత్‌పై కత్తులు నూరుతున్నారట..!
- జూబ్లీహిల్స్‌లో లోకల్, నాన్ లోకల్ కాదు పంచాయితీ..
- రేవంత్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిందే : కేటీఆర్

2 లో



## ఓట్ల చోరీని అడ్డుకుంటే.. బిహార్‌లో మాదే అధికారం

- రాహుల్ గాంధీ

2 లో



# అందరినోటా జూబ్లీహిల్స్..

- ఆదివారంతో ఉప ఎన్నిక ప్రచారానికి తెర
- 11న పోలింగ్ జరగనుండగా 14న ఫలితం
- అభివృద్ధి.. సంక్షేమ నినాదంతో కాంగ్రెస్..
- భారాస... బాకీ కార్డుల ప్రచారం..
- భారాస, కాంగ్రెస్ ఒక్కటేనంటూ భాజపా..
- అంతంతగానే స్వతంత్రుల ప్రచారం..
- అహరహం శ్రమిస్తున్న కాంగ్రెస్, భారాస, భాజపా

2 లో



# అందరినోటా జూబ్లీహిల్స్..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ రేకెత్తిస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం పతాక స్థాయికి చేరింది. భారాస, కాంగ్రెస్, భాజపా అహరహం శ్రమిస్తున్నాయి. ఆదివారం సాయంత్రంతో ప్రచారానికి తెరపడనుంది. ఈ నెల 11న పోలింగ్ జరగనుండగా 14న ఫలితం తేలనుంది. మొత్తం 58 మంది అభ్యర్థులు రంగంలో ఉండగా ప్రధానంగా భారాస, కాంగ్రెస్, భాజపాల మధ్య పోటీ నెలకొంది. భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య మాగంటి సునీత పోటీ చేస్తుండగా.. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్‌యాదవ్, భాజపా నుంచి లంకల దీపక్‌రెడ్డి బరిలో ఉన్నారు. మూడు పార్టీలూ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

అభివృద్ధి.. సంక్షేమ నినాదంతో కాంగ్రెస్..

అధికార కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎన్నికల ప్రచార బాధ్యతలను చేపట్టారు. జూబ్లీహిల్స్‌లో గెలిచి కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని రుజువు చేయాలనేది లక్ష్యం. అభివృద్ధి.. సంక్షేమ నినాదం చేస్తున్నారు. నాలుగు రోజులు రోడ్‌షో నిర్వహించారు.

దాదాపు ఏడు డివిజన్లలో పర్యటించారు. పలు సామాజిక వర్గాల సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక వ్యూహం రచించి డివిజనుకు ఇద్దరేసి మంత్రులను.. పది పోలింగ్ కేంద్రాలకు ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీని.. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక నేతను ఇన్‌ఛార్జిగా నియమించారు. నియోజకవర్గంలో దాదాపు రూ.300 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని.. సంక్షేమ పథకాలను అమలు చేశామని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సీఎం తన ప్రచారంలో భారాస, భాజపా లక్ష్యంగా ఆరోపణలు గుప్పించారు. మూడు పర్యాయాలు మాగంటి గోపీనాథ్ గెలిచినా నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని ప్రచారం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారాసతో భాజపా మిలాఖత్ అయిందని ఆరోపించారు.

భారాస... బాకీ కార్డుల ప్రచారం..

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదంటూ ఆ పార్టీ బాకీ కార్డుల ప్రచారం భారాస విస్తృతంగా చేసింది. దివంగత మాగంటి గోపీనాథ్ భార్య సునీత పోటీ చేస్తుండడంతో సెంటిమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లింది. కేటీఆర్ అన్నీ తానై వ్యూహాలు రూపొందించారు. అన్ని డివిజన్లలో విస్తృతంగా పర్యటించి రోడ్‌షోలు చేశారు. కేసీఆర్ ప్రచారం చేస్తారని శ్రేణులు భావించినా ఆయన పార్టీ ముఖ్యుల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. భారాస కూడా పలువురు నేతలను క్షేత్రస్థాయిలో నియమించింది. వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా కేటీఆర్ ఆరోపణలు చేశారు. మహిళలకు రూ.2,500 ఇవ్వలేదని, పింఛన్ సొమ్ము పెంచలేదని, నిరుద్యోగ భృతి అమలు కాలేదని, కల్యాణ లక్ష్మి, ఆడపిల్లలకు స్కూటీ లాంటి పథకాల్లో ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. హరీశ్‌రావుకు పితృవియోగంతో ప్రచార బాధ్యత కేటీఆర్‌పైనే పడింది. కాంగ్రెస్, భాజపా ఒక్కటేనని కేటీఆర్ ప్రచారంలో ఆరోపించారు. మైనార్టీలకు కేసీఆర్ మాత్రమే సంక్షేమం అందించారని, కాంగ్రెస్ ఓట్ల రాజకీయం ఆడుతోందంటూ ప్రచారం నిర్వహించారు. సామాజిక వర్గాల వారీగా భారాస సమావేశాలు నిర్వహించింది. తెరవెనుక మంత్రాంగం నడుపుతోంది. పలువురి మద్దతు కూడగట్టింది.

భారాస, కాంగ్రెస్ ఒక్కటేనంటూ భాజపా... జూబ్లీహిల్స్‌లో మనుగడ కోసం భాజపా పోటీ పడుతోంది. ముక్కోణపు పోటీలో తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేస్తోంది. భాజపా అభ్యర్థి ప్రకటన జాప్యం కారణంగా ప్రచారం ఆలస్యంగా ప్రారంభమైంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నీ తానై ప్రచారం నిర్వహించారు. అన్ని డివిజన్లలో రోడ్‌షోలు నిర్వహించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ రఘునందన్‌రావు తదితరులు కూడా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నియోజకవర్గంలో మైనార్టీ ఓట్లు అధికంగా ఉన్నా.. ఇతర ఓటర్ల ఐక్యత కోసం ప్రయత్నాలు జరిగాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనంటూ కిషన్‌రెడ్డి ఆరోపణలు గుప్పించారు.

అంతంతగానే స్వతంత్రుల ప్రచారం..

ఈసారి ఉప ఎన్నికలో భారీగా స్వతంత్రులు పోటీ పడినా పెద్దగా ప్రచారం లేదు. కొంతమంది ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పోటీకి దిగారు. నిరుద్యోగ జేఏసీ ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం వివాదంగా మారింది.

వ్యూహం మారింది...

ప్రచారంలో అనేక హామీలు ఇచ్చిన నాయకులు శనివారం నుంచి వ్యూహం మార్చారు. సామాజిక వర్గాలు, ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతాలే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. వారికి రకరకాలుగా భరోసా ఇస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి కొన్నేసి పేర్లతో విడిగా జాబితాలు తయారుచేసుకొని వారి బాధ్యతలను కీలక నాయకులకు అప్పగిస్తున్నారు.

ఆ బస్తీలే.. బలగం!..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చివరి దశలో ప్రధాన పార్టీలు కీలక వ్యూహాలను అమలు చేస్తున్నాయి. బస్తీల్లోని ఓటర్లను నేరుగా కలిసే ప్రయత్నాలు ప్రారంభించాయి. పోలింగ్ ఎక్కువగా ఉండే బస్తీలను ఎంచుకుంటుండటం పార్టీల వ్యూహాన్ని చాటుతోంది. నేతలు గతంలో ఆ ప్రాంతాలు ఎటువైపు మొగ్గుచూపాయనే లెక్కలు తీస్తున్నారు. ఆయా వర్గాల పెద్దలే లక్ష్యంగా మంతనాలు సాగిస్తున్నారు. బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్ల సరిహద్దుల్లో ఉండే దిగువ మధ్య తరగతి ఓటర్ల మద్దతు ఇప్పుడు కీలకంగా మారింది. ఈ ఓట్లను కూడగట్టేందుకు కొన్ని రోజులుగా రెండు ప్రధాన పార్టీలు నిశితంగా దృష్టిసారించాయి. ఈ రెండు డివిజన్ల పరిధిలో 1.10 లక్షల ఓట్లు ఉన్నట్లు అంచనా. వాటిలో ఎన్‌ఆర్‌ఆర్‌పురం, సైట్ 1, 2, 3, ఇందిరానగర్, సాయిబాబానగర్, రాజునగర్, వినాయకనగర్, ఎస్పీఆర్ హిల్స్‌తోపాటు 50 బస్తీలు, మరోవైపు ప్రతిభానగర్, రాజీవ్‌గాంధీనగర్, ఇందిరానగర్ తదితర బస్తీలు ఉన్నాయి. ఒక్కో వీధిలో వెయ్యి నుంచి రెండు వేల మంది ఓటర్లు నివసిస్తున్నారు. కొన్ని చోట్ల మురికివాడల్లో ఇంతకన్నా ఎక్కువ మందే ఉన్నారు.

# పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా..?



ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేయడానికి అది ఏమైనా నీ అయ్య సొమ్మా..? నీ అబ్బ సొమ్మా..? అని కేటీఆర్ నిలదీశారు. ప్రజల సొమ్మును ప్రజలకు ఇవ్వకపోతే రేవంత్ రెడ్డి గల్లాపట్టి యూసుఫ్‌గూడ నడి బజార్లకు గుంజి మీ పైసలు ఇప్పించే జిమ్మేదారి మాది అని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా యూసుఫ్‌గూడలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

కొంతమంది ఆకురౌడీలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని బెదిరిస్తున్నారాట. గెలవ్వక ముందు ఇన్ని నకరాలు ఇస్తున్నారు.. పొరపాటున గెలిస్తే ఈ నేరచరిత్ర వారు మనల్ని బతకనిస్తారా..? భర్తను కోల్పోయిన మాగంటి సునీతను ఓడగొట్టేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఇప్పటి వరకు 250 కోట్లు ఖర్చు పెట్టిండడు. షేక్ పేటలో 6 వేలు, యూసుప్‌గూడలో 5 వేలు, ఎర్రగడ్డలో 4 వేలు, బోరబండలో 6 వేలు ఇంటింటికి పంపుతున్నాడు. గమ్మత్తు ఏంటంటే ఈ డబ్బుల్లో కూడా కిందిస్థాయి నేతలు కమీషన్లు కొట్టి 2 వేలు ఇచ్చారట. ఈ పైసలు నాలుగు రోజుల్లో అయిపోతాయి.. వీటి కోసం ఆలోచించొద్దు.. మీ జీవితం గురించి ఆలోచించండి అని కేటీఆర్ సూచించారు.

కాంగ్రెస్ ఓడిపోతుందని సర్వేల్లో తేలేసరికి 14 మంది మంత్రులు తిరుగుతున్నారు. సీఎం కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నడు.. ఇవాళ మీట్ ది ప్రెస్ పెట్టి ఆయన ఫ్రస్టేషన్ అంతా తీసుకుంటుండు. జూబ్లీహిల్స్‌లో గెలిచినా, ఓడినా 2034 దాకా ఆయనే సీఎం అట. రాసిపెట్టుకోండి కాంగ్రెస్ ఉంటంది అంటుండు. నువ్వు గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి.. నవంబర్ 14న జూబ్లీహిల్స్ కొట్టే దెబ్బతో నీకు ఏమైతదో, నీ కుర్చీ ఉంటదో, ఊడిపోతదో యాదిపెట్టుకో. రేవంత్ రెడ్డి ఇచ్చే నాలుగు వేలు, ఆరు వేలకు ఆశపడితే మీరే మోసపోతరు గోస పడుతరు. రెండేండ్ల కింద మోసపోయాం.. ఇప్పటికే అవస్థలు పడుతున్నాం. కుక్కర్లు పంచుతున్నారట. చీరలు పంచుతున్నారట. పైసలు పంచుతు న్నారట.. ప్రభుత్వాన్ని నడిపితే సీదా కొట్లాడు.. ఆ దమ్ము లేదు.. దిగజారి పోయి మాట్లాడుతున్నడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

సీఎం రేవంత్ రెడ్డిపై ఢిల్లీలో కత్తులు సీఎం రేవంత్ రెడ్డిపై ఢిల్లీలో కత్తులు నూరుతున్నారట.. నల్లగొండ, ఖమ్మం లీడర్లు కలిసి ఆయన కుర్చీని లాగేందుకు యత్నిస్తున్నారట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో యూసుఫ్‌గూడలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఇందిరమ్మ రాజ్యం అని ఇండ్లు కూలగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. శని, ఆదివారం వచ్చిందంటే హైడ్రా పేరిట బస్తీలను కూలగొడుతున్నాడు. అందుకే ఇందిరమ్మ రాజ్యం పేరిట ఇండ్లు కూలగొట్టే వారికి ఓట్లు వేద్దామా..? హైడ్రా ద్వారా ఈ రెండేండ్లలో వేల ఇండ్లు కూలగొట్టారు. బుల్డోజర్ వచ్చి ఇల్లు కూలగొడుంతే కేసీఆర్ అన్నా ఎక్కడున్నవ్ రావాలని అంటున్నడు ఓ తమ్ముడు. కత్తి వాడికిచ్చి యుద్ధం చేయమంటే ఎట్ల..? కత్తి మాకు ఇవ్వండి బుల్డోజర్‌కు అడ్డం పోయి ఆపే బాధ్యత మాది. ఆపాలంటే కారుకు ఓటేయండి అని కేటీఆర్ కోరారు.

రేవంత్ రెడ్డి మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతూ.. ఇంకా మాకు మూడేండ్లు ఉందని అంటున్నడు.. మైండ్ బ్లాంక్ అయ్యేలా ఓటుతో బుద్ధి చెపితే మూడేండ్లు ఉంటడో.. మూడు నెలలు ఉంటడో ఎవరికి ఎరుక లేదు. నల్లగొండ, ఖమ్మం లీడర్లు కత్తులు నూరుతున్నారట. కుర్చీని మడత పెట్టి కారు గుర్తు మీద గుద్దితే అన్ని సెట్ అవుతాయని కేటీఆర్ అన్నారు.

ఎన్నికల ముందు తియ్యటి పుల్లటి మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఇప్పుడు హామీల అమలుపై నిలదీస్తే.. పైసలు ఎప్పుడిస్తవ్ అంటే నా దగ్గర పైసల్లేవు నన్ను కోసుకు తింటారా అని అంటున్నడు. నన్ను దొంగలాగా చూస్తున్నారు ఢిల్లీల్లో అని రేవంత్ మాట్లాడుతున్నడు. చాలా మంది సీఎంలను చూశాం. చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌ను చూశాం. ఇంత దివాళాకోరు మాటలు మాట్లాడిన సీఎం ఎవరూ లేరు. 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే దిక్కు లేదు.. ఇంకొకర్ని గెలిపిస్తే ఏం చేస్తడు.. పెళ్లిళ్లకు పేరంటాలకు తిరుగుడు తప్ప, తామేం అభివృద్ధి చేయడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అంటున్నడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రపంచ బ్యాంకుకు దరఖాస్తు పెట్టుకున్నాడు 100 కోట్ల కోసం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాలకు రూపాయి ఇవ్వనోడు మనకు జూబ్లీహిల్స్‌లో ఇస్తాడా..? అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వకుండ సతాయిస్తున్నాడు. 10 వేల కోట్లు బాకీ ఉన్నాడు కాలేజీలకు. ఆ పైసలు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలను రేవంత్ రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నాడు. రిటైర్డ్ ఉద్యోగులను పంట్టించుకోవడం లేదు. 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ప్రజలకు 4 కోట్ల తెలంగాణ మందికి న్యాయం చేసే అవకాశం దక్కింది. సర్వేల్లో సునీత గెలుస్తుంది అనగానే మంత్రి పదవి ఇచ్చిండు అజారుద్దీన్‌కు.. ఎన్నికలు లేనప్పుడు సినిమా వాళ్లను జైల్లో పెట్టిండు. ఇప్పుడు ఎన్నికలు రాగానే అదే సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టి కాళ్లు మొక్కడం ఒక్కటి తక్కువ.. బలవంతపు సన్మానం చేయించుకుండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఏక్ పోలీస్ అన్నడు.. కానీ మోసం చేసిండు. పోలీసు కుటుంబాల సభ్యులను పోలీసుల చేత కొట్టించిండు.. ఈ క్రమంలో దుర్మార్గపు ప్రభుత్వానికి పోలీసులు అండగా నిలబడకండి అని విజ్ఞప్తి చేస్తున్నా అని కేటీఆర్ పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో లోకల్, నాన్ లోకల్ కాదు పంచాయితీ.. సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాల్సిందే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫ్‌గూడలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. సరిగ్గా 30 రోజుల నుంచి ప్రతి రోజు బీఆర్ఎసోళ్లు, కాంగ్రెసోళ్లు మీ ఇంటికి వస్తున్నరు. మాకే ఓటేయండి అని దండం పెట్టి అడుగుతున్నరు. మీకు దండం పెట్టి ఒక్కటే చెబుతున్నా.. గుండె మీద చేయి వేసుకుని ఒక్కటే ఆలోచన చేయండి.. పదేండ్లు కేసీఆర్ పాలనలో పరిస్థితులు బాగుండేనా..? కాంగ్రెస్ పాలనలో బాగున్నదా..? అని ఆలోచించండి. ఏమన్నా లాభమైందా ఆలోచించండి. పదేండ్లు కేసీఆర్ నాయకత్వంలో పేదలను కడుపులో పెట్టుకుని చూసుకున్నారు. హైదరాబాద్, తెలంగాణలో సర్వతోముఖాభివృద్ధి సాధించారు. అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిచాం అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో 42 ఫ్లై ఓవర్లు కట్టుకున్నాం. లింకు రోడ్లు వేసుకున్నాం. బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసుకున్నాం. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా కాపాడుకున్నాం. వేల పరిశ్రమలు తెచ్చుకున్నాం.. లక్షల కొద్ది ఉద్యోగాలు సృష్టించుకున్నాం. వ్యాపారాలు విస్తరించాయి. పదేండ్లు సంతోషంగా ఉన్నాం. కేసీఆర్ ఉన్నప్పుడు భూమల ధర ఎట్ల ఉండే.. ఇప్పుడు ఎట్ల అయిందో ఆలోచించండి.. పేదల ఆస్తులు హారతి కర్పూరంలాగా కరిపోతున్నాయి ఈ కాంగ్రెస్ పాలనలో అని కేటీఆర్ పేర్కొన్నారు. నేను లోకల్ అని అంటున్నడు కాంగ్రెస్ అభ్యర్థి. లోకల్, నాన్ లోకల్ కాదు పంచాయితీ.. ఎన్ని అబద్ధాలు, గ్యారెంటీలు చెప్పి అధికారంలోకి వచ్చిందో మీరు గుర్తుకు తెచ్చుకోండి. తులం బంగారం వచ్చిందా%ొ%? రెండున్న ర వేలు వచ్చాయా..? 4 వేల పెన్షన్ వచ్చిందా..? అయినా కూడా మళ్లీ ఓట్లు వేద్దామా..? రెండేండ్లలో ఒక్క మంచి పని చేయలేదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ఇవాళ అభివృద్ధి చేస్తామంటే నమ్ముదామా..? కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి బుద్ధి చెబుదామా..? కాంగ్రెస్ అభ్యర్థి లోకల్ అయి ఉండొచ్చు.. కానీ ప్రజలను మోసం చేసింది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాబట్టి బుద్ధి చెప్పాల్సిందే అని కేటీఆర్ అన్నారు.

## 2034 వరకూ మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్‌ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు.

**కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతివ్వలేదు..**

కేటీఆర్ జీవితంలోనే అధికారం అనే రేఖ లేదు. కుమారుడి విషయంలో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారు. కేటీఆర్ దశే బాగాలేకపోతే కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ఏం లాభం? కేటీఆర్ ఎన్నికల ప్రచారం పుష్ప సినిమాలో శ్రీలీల ఐటమ్‌సాంగ్‌ను గుర్తుకు తెస్తోంది. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్ని కూడా నేను రద్దు చేయలేదు. వాటిని కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్తపథకాలు తీసుకొచ్చాను. ఎస్సీ వర్గీకరణపై ఎవరూ చేయని సాహసం చేశాను. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపాను. దేశంలో ఎవరూ చేయని కులగణనను రాష్ట్రంలో చేసి చూపించాను. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించాను. మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక ఎన్నికల హామీలు నెరవేర్చాను.

**భాజపాకు డిపాజిట్ వస్తే దేశం మొత్తం గెలిచినట్లే..**

రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు గుజరాత్ తరలి వెళ్లేందుకు భాజపా నేతలు కృషి చేస్తున్నారు. సెమీ కండక్టర్ల కంపెనీ ఆ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి యత్నిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాది ఫెవికాల్ బంధం. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించాం. ఇప్పటి వరకు విచారణ ఎందుకు ప్రారంభించలేదు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ తెచ్చుకుంటే భాజపా దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి.. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది"అని రేవంత్ అన్నారు.

## గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోంది..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై ఆయన తల్లి మహానంద కుమారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోందన్నారు. ఆయన ఎప్పుడు చనిపోయారన్నది తల్లిగా తనకే తెలీదన్నారు. 'జూన్ 6న చనిపోయారా.. 8న చనిపోయారా?' అన్నదీ సందేహంగానే ఉందన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాగంటి మొదటి భార్య మాలిని, ఆమె కుమారుడు తారక్‌తో కలిసి మహానంద కుమారి మీడియాతో మాట్లాడారు. " కేటీఆర్ వచ్చిన తర్వాత మరణవార్తను బయటకు చెప్పారు. గోపీనాథ్ 3 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గొప్ప పేరు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి ఆస్పత్రిలో ఉంటే.. ఒక్క రోజు కూడా చూడటానికి టైమ్ ఇవ్వలేదు. ఒక్క అటెండర్‌ను కూడా పెట్టలేదు. గోపీనాథ్ జూన్ 8న చనిపోయారని చెప్పారు.

లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మొదటి భార్య, బిడ్డలు, నా పేరు కూడా లేదు. మొదటి భార్యతో విడాకులు కూడా కాలేదు. నేను గోపీనాథ్‌తో సునీత పెళ్లి చేయలేదు. ఫ్యామిలీ సర్టిఫికెట్‌లో మా పేరు లేదు. కేటీఆర్ వెంట పరుగెత్తి నాకు జరిగిన అన్యాయం గురించి చెప్పాలి అనుకుంటే ఆయన కూడా వినలేదు. ఇది డబ్బు సమస్య కాదు. మాకు గుర్తింపు లేదు. అందుకే మీడియా ముందుకొచ్చాం. తల్లిగా ఎంతో బాధపడుతున్నా. సునీతకు టికెట్ ఇచ్చేటప్పుడు కేటీఆర్ మాకు కనీసం సమాచారం ఇవ్వలేదు.

గోపీనాథ్ మొదటి భార్య, కుమారుడికి గుర్తింపు ఉండాలి కదా. మాలిని ఎంతో బాధపడుతోంది. ఎన్నో అవమానాలు పడింది. వద్దు అనుకుంటే మొదటి భార్యతో ఎప్పుడో విడాకులు తీసుకునేవాడు. అలా జరగలేదు అంటే.. సాఫ్ట్ కార్నర్ ఉన్నట్లే కదా. నలుగురిలో నిరూపించుకోవాలనే బయటకు వచ్చాం. నా పెద్ద కొడుకు కూడా టికెట్ కోసం ప్రయత్నించాడు. గోపీనాథ్ తల్లిగా నాకు అడగాల్సిన హక్కులేదా? లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మా పేర్లు లేవని ఆగస్టు 11 నుంచి తహసీల్దార్ కార్యాయానికి వెళ్లి వస్తున్నాం. ఈ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు" అని అన్నారు.

మాకు గుర్తింపు లేదు: తారక్

తమకు లీగల్‌గా ఎలాంటి గుర్తింపు లేదని గోపీనాథ్ మొదటి భార్యకుమారుడు తారక్ ఆవేదన వ్యక్తం చేశారు. " మా అమ్మతో చట్టపరంగా విడాకులు కాలేదు. తారక్ అంటే ఎవరో తెలియదన్న మాగంటి సునీత.. జూన్ 6న నాకు మొదటి సారి ఫోన్ చేశారు. ఎవరో తెలియకపోతే.. ఎందుకు ఫోన్ చేసినట్లు? గ్రాడ్యుయేషన్ డేకి రావాలని మా నాన్న అనుకున్నారు. కానీ, హఠాత్తుగా చనిపోయారు. సునీత నాకు ఫోన్ చేసి.. నువ్వు ఇండియా రావాల్సిన అవసరం లేదు. రెజ్యూమె పంపించు కేటీఆర్ అంకుల్ కంపెనీస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. మా పెద్దనాన్న మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారు. జూన్ 25న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అప్లై చేశారు. అప్పుడు అఫిడవిట్‌లో ఎవరి పేర్లు పెట్టారో నాకు తెలియదు. మా అమ్మ, నాన్నమ్మ, నా పేర్లను లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో పెట్టాలి" అని కోరారు.

## ఓట్ల చోరీని అడ్డుకుంటే..
## బిహార్‌లో మాదే అధికారం..

బిహార్ :
భాజపా, ఆరెస్సెస్‌లు దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. 'ఇండియా' కూటమి మాత్రం దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తోందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కిషన్‌గంజ్‌లో నిర్వహించిన సభలో ఈమేరకు ప్రసంగించారు. రాష్ట్రంలో ఓట్ల చోరీని అడ్డుకుంటే.. 100 శాతం 'ఇండియా' కూటమిదే అధికారమని పేర్కొన్నారు. "కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీపై ఆధారాలు చూపించాం. కానీ.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లు సమాధానం ఇవ్వలేక పోయారు. ఎందుకంటే.. వాస్తవాలన్నీ ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చాయి. మోదీ, అమిత్ షాలు దేశంలో ఎక్కడికెళ్లినా.. చివరకు 'ఓట్ల చోరీ' విషయంలో దొరికిపోతారు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఓట్ల చోరీని అడ్డుకుంటే బిహార్‌లో 'ఇండియా' కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. దీని కోసం యువత, రైతులు, కార్మికులంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

"దేశంలో ప్రధాని మోదీ, బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ ఉపాధిని నాశనం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కోరుకోవడం లేదు. స్థానికంగా అనేక పంటలు పండుతాయి. కానీ, 20 ఏళ్లలో ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయలేదు. ఎప్పుడైనా ప్రజలతో మాట్లాడితేనే కదా.. వారి అవసరాలు తెలుసుకునేది" అని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలో విద్యారంగాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

## బిహార్ అసెంబ్లీ పోరు..

**రెండో దశ ప్రచారానికి తెర**

బిహార్ :
బిహార్‌లో అసెంబ్లీ రెండో దశ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. 122 శాసనసభ స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను తొలిదశలో 121 స్థానాల్లో పోలింగ్ పూర్తైన విషయం తెలిసిందే. మొదటిదశలో రికార్డు స్థాయిలో 65శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం సహా దేశవ్యాప్తంగా ఎనిమిది శాసనసభ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి.

భాజపా అగ్రనేతలు..

బిహార్‌లో ప్రచారం చివరి రోజు ఎన్డీయే, మహాగఠ్‌బంధన్ కూటములకు చెందిన నేతలు ముమ్మర ప్రచారం చేశారు. భాజపా స్టార్ క్యాంపెయినర్లు, సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌తోపాటు ఇతర నేతలు బహిరంగ సభల్లో ప్రసంగించారు. సాసారామ్, అర్వాల్‌లలో అమిత్ షా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ భాజపా బలహీనంగా ఉండడంతో అగ్రనేతలు ముమ్మర ప్రచారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా దాదాపు 14 సభల్లో పాల్గొన్నారు. వీటితోపాటు రోడ్ షోలు నిర్వహించారు.

రాహుల్, తేజస్వీ ముమ్మర ప్రచారం..

ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ అనేక నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ సీమాంచల్ ప్రాంతంలోని కిషన్‌గంజ్, పూర్ణియా జిల్లాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఇక్కడ ముస్లిం జనాభా ఎక్కువ. మొత్తంగా రాహుల్ గాంధీ 15 సభల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో తొలిసారి ప్రచారం నిర్వహించిన ప్రియాంకా గాంధీ.. దాదాపు పది సభల్లో పాల్గొన్నారు. జన్‌సురాజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్.. ఝంఝార్‌పుర్, మధుబనీలలో రోడ్ షోలు నిర్వహించారు.

ఎనిమిది స్థానాలకు..

తెలంగాణలోని జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఎనిమిది శాసనసభ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. జమ్మూ కశ్మీర్ బద్గాం, నగ్రోటా, రాజస్థాన్‌లోని అంతా, ఝార?ండ్‌లోని ఘాట్‌శిలా, పంజాబ్‌లోని తరన్ తారన్, మిజోరాంలోని డంపా, ఒడిశాలోని నౌపాడా నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఆయా స్థానాల్లో ప్రచారానికి నేటితో తెరపడింది.

జూబ్లీహిల్స్‌లో హోరాహోరీ..

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా ప్రధాన పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. మొత్తం 58 మంది అభ్యర్థులు రంగంలో ఉండగా ప్రధానంగా భారాస, కాంగ్రెస్, భాజపాల మధ్య పోటీ నెలకొంది. భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య మాగంటి సునీత పోటీ చేస్తుండగా.. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్‌యాదవ్, భాజపా నుంచి లంకల దీపక్‌రెడ్డి బరిలో ఉన్నారు. మూడు పార్టీలూ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సదస్సు ప్రారంభం





ఏ ఎం న్యూస్ ఓయూ:

ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఫెడరేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సదస్సు యొక్క ఎనిమిదవ ఎడిషన్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ (NITW) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. సదస్సు ప్రారంభోత్సవానికి యూనివర్సిటీ కోట్ డి'అజుర్ ఫ్రాన్స్ నుండి ప్రొఫెసర్ ఫాబియన్ ఫెరరో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ వైస్-ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం సభకు అధ్యక్షత వహించారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ గౌరవ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి, ఎన్ఐటి వరంగల్ గౌరవ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, మరియు యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా నుండి ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ కట్కూరి గౌరవ అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ వివిధ శాస్త్రీయ మరియు పారిశ్రామిక రంగాలలో యొక్క పరివర్తనాత్మక పాత్రను నొక్కి చెప్పారు. సమావేశ అధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ వైస్-ఛాన్సలర్, సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ 108 ఏళ్ల చరిత్రను పంచుకుంటూ, ఇ-హెల్త్, స్మార్ట్ మొబిలిటీ, వ్యవసాయం వంటి రంగాలలో ఐ ఓ టి ఆధారిత పరిష్కారాలను అవలంబించడంలో సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఫాబియన్ ఫెరరో నిర్వాహకులను అభినందించారు. అంతిమ వినియోగదారులకు నిజమైన విలువను అందించడానికి ఐ ఓ టి అమలులో సైబర్ సెక్యూరిటీ, గోప్యత మరియు సామాజిక ప్రభావానికి ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు, దేశం నలుమూలల నుండి వచ్చిన పరిశోధక పండితులు, భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు మరియు ఆన్‌లైన్‌లో పాల్గొన్న అంతర్జాతీయ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ని గెలిపించండి : కేటీఆర్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




ఒకవైపు అభివృద్ధి, మరొకవైపు సంక్షేమం, రెండు కళ్ళలా తెలంగాణను అభివృద్ధి చేసుకున్నాం అని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ పోచమ్మ తల్లి ఆలయం ముందు ఉన్న రోడ్డులో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ సమక్షంలో యూసుఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్ షోలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయం లో భూముల ధర ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది.. కాంగ్రెస్ హయాంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా ఆగమైపోయింది. మీ గుండె మీద చేయి వేసి ఆలోచించుకోండి, పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం, ఆడబిడ్డ మాగంటి సునీతమ్మ ను గెలిపించండి. బ్యాలెట్ మీద 3వ నెంబర్ పైన ఉన్న కారు గుర్తు మీద ఓటు వేసి మాగంటి సునీత గోపినాథ్ ని ఆశీర్వదించి గెలిపిం చండి అని అన్నారు కిక్కిరిసిన జన సందోహంతో సభ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ కార్పొరేటర్ సామల హేమ తో పాటు వివిధ హోదాల నాయకులు,జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకు రాళ్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించండి

### - జనరల్ సెక్రెటరీ డి. ప్రేమ్ కుమార్..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



గతంలో కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి మీరు అవకాశం ఇచ్చారని ఈసారి జరిగే ఉప ఎన్నిక లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇవ్వాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా జనరల్ సెక్రెటరీ డి. ప్రేమ్ కుమార్ ఏ.ఎం. న్యూస్.మీడియా ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఏడు డివిజన్ ల లోని ప్రజల ను కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసిన అభివృద్ధి శూన్యమని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి భారతీయ Iron పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు.

## మహారాష్ట్రలో మరో భూ కుంభకోణం..

### ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడి కంపెనీ బాగోతం

### నకిలీ పత్రాలతో రాష్ట్ర ప్రభుత్వ భూమి ఆక్రమణ

ముంబై, నవంబర్ 9:

మహారాష్ట్రలో మరో భారీ భూ కుంభకోణం వెలుగు చూసింది. గత కొద్ది రోజుల్లో ఇది మూడో భూ కుంభకోణం బీజేపీ-శివసేన కూటమి ప్రజా ధనాన్ని దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. కూటమి పార్టీల బలంపై ఆధారపడి పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం మిత్రపక్ష పార్టీల నేతలు, వారి కుమారులు యథేచ్ఛగా భూ దోపిడీకి పాల్పడుతుంటే తన వంతు సహకారం అందిస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు. పుణె సమీపంలోని ముండ్వా వద్ద రూ.1800 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన అమెడియా ఎంటర్‌ప్రైజస్‌కు ప్రభుత్వం రూ.300 కోట్లకే విక్రయించినట్టు తీవ్ర ఆరోపణలు రాగా, ఇప్పుడు తాజాగా, అదే అమెడియా హోల్డింగ్స్ కంపెనీ బోపోడి ప్రాంతంలో ఒక భారీ భూ కుంభకోణానికి పాల్పడింది.

వ్యవసాయ శాఖకు చెందిన భూమిని ఆ కంపెనీ స్వాధీనం చేసుకుని, తహసీల్దార్‌తో కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించిన సంగతి వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో అమెడియా కంపెనీ డైరెక్టర్ దిగ్విజయ్ అమర్‌సింగ్ పాటిల్ సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కుంభకోణంపై నాయిబ్ తహసిల్దార్ ప్రవీణ్ శశికాంత్ బోర్డే (50) ఖాడక్ పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వం తరపున ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ కుంభకోణం జరిగిన స్థలం మామ్లత్దార్ కలెక్టరేట్ ఛత్రపతి శివాజీ రోడ్‌లో ఉండగా, 2024 ఫిబ్రవరి 12 నుంచి 2025 జూలై 1 మధ్య ఇది జరిగినట్టు భావిస్తున్నారు.

రూ.1800 కోట్ల భూమికి రూ.500 స్టాంప్ డ్యూటీ

పుణెలోని ముంద్వారా ప్రాంతంలో రూ.1800 కోట్ల విలువ చేసే 40 ఎకరాల ప్రభుత్వ భూమిని మహారాష్ట్ర ప్రభుత్వం అజిత్ పవార్ కుమారుడి కంపెనీకి రూ.300 కోట్లకే కేటాయించడమే కాక, స్టాంప్ డ్యూటీని కూడా రద్దు చేసింది. వందల కోట్ల రూపాయల విలువైన భూమికి రూ.500 మాత్రమే స్టాంప్ డ్యూటీగా వసూలు చేశారంటే దీనిలో ప్రభుత్వ ప్రమేయం, సహకారం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే వందల కోట్ల రూపాయల భూ కుంభకోణంలో తన కుమారుడి పాత్ర గురించి బయటపడటంతో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ బురద కడుక్కోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమైన ఆయన ఆ భూమి ఒప్పందాన్ని రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ భూమికి సంబంధించి ఒక్క రూపాయి వ్యవహారం కూడా జరగలేదని, భూమి స్వాధీనం జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అనవసరంగా తన కుటుంబం పరువు తీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాగా, మహారాష్ట్రలో మీరా భయందర్‌లోని రూ.200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని మహారాష్ట్ర మంతి ప్రతాప్ సర్‌నాయక్ తన సొంత విద్యాసంస్థ కోసం రూ.3 కోట్లకే ప్రభుత్వం నుంచి అక్రమంగా పొందిన విషయం వెలుగులోకి వచ్చింది.

## జుబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

### సర్వేలపైనా పలు పార్టీల నజర్

ఏఎం న్యూస్ / హైదరాబాద్,నవంబర్9:



గ్రేటర్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి మరో వారం రోజుల్లో ఉప ఎన్నిక జరుగుతోంది. ప్రస్తుతం బరిలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల్లోనూ గెలుపుపై తీవ్రమైన సస్పెన్స్ కొనసాగుతోంది. ఎవరికి వారు గెలుపు గుర్రంపై ధీమా వ్యక్తం చేస్తున్నా అంతర్గత చర్చల్లో మాత్రం ప్రత్యర్థుల ఎత్తులపై చర్చలు వేస్తున్నారు. వారి కంటే మనం బాగా ప్రచారం చేస్తున్నామా ఎక్కడెక్కడ ? ముందు ఉన్నాం ఏ ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నాం అనేదానిపై రకరకాల సర్వేలు చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచారాన్ని భేరీజు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోని బిఆర్ఎస్ - కాంగ్రెస్ వర్గాలు సర్వేలను ఆధారం చేసుకుని గెలుపు తమది అంటూ ప్రచారం చేసుకోవడం ఒక అంశం అయితే .. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు ఆధారంగా ఆయా పార్టీలు తమ నాయకులకు పదవులు ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తూ ఉండటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పదవులు ఆశించిన వారు .. నామినేటెడ్ పదవులు ఆశించిన వారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఆ పార్టీని గెలిపించేందుకు గట్టిగా కష్టపడుతున్నారు. ఇక బిఆర్ఎస్ లోను ఇదే తరహా ప్రచారం జరుగుతోంది. పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్న వారు ... వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న వారు కేసీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం .. కేటీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం గట్టిగా కష్టపడుతున్నారు. ఉప ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వీరిలో ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి.

## ఔను..భారత్ పర్యటనకు వెళ్ళే ఆలోచన ఉంది

### మోడీ మంచి మిత్రుడు..వాణిజ్య చర్చలు సాగుతున్నాయి

### నా ఒత్తిడితో రష్యా నంచి చమురు కొనుగోళ్లు ఆపారు

### స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఏఎం న్యూస్ / హైదరాబాద్,నవంబర్9:

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారత్ పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మంచి మిత్రుడని చెప్పిన ట్రంప్.. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్నారు. త్వరలో భారత్-అమెరికా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తాయని ట్రంప్ తెలిపారు. భారత్‌లో పర్యటనకు సిద్ధమవు తున్నారు. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉంది. ఈ విషయంపై స్వయంగా హింట్ ఇచ్చిన ట్రంప్.. ప్రధాని మోదీ పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. బరువు తగ్గించే మందుల ధరలను తగ్గించడానికి సంబంధించి కొత్త ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీతో వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోళ్లను భారీగా తగ్గించిందని కూడా ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఇరు దేశాల వ్యాపార ఒప్పందాల నేపథ్యంలో తాను త్వరలో భారత్‌ను సందర్శిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీ గొప్ప మిత్రుడని, మహానుభావుడని కీర్తించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు భారత్ దాదాపు ఆపేసిందని, ఇది తన ఒత్తిడికి ఫలితమని కూడా ట్రంప్ అన్నారు. ఇలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌ల నేపథ్యంలో రెండు దేశాలు మార్చి నుంచి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందం కోసం ఇప్పటికి ఐదు రౌండ్ల చర్చలు జరిపాయి. మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. నేను అక్కడికి రావాలని ఆయన కోరుకుంటున్నారు. మేము దాన్ని పరిశీలిస్తున్నాం. నేను వెళ్తాను. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి' అని ట్రంప్ అన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్ లో పర్యటించాలని మీరు ప్లాన్ చేస్తున్నారా? అని ఓ విలేకరి ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'అలా కావొచ్చు. అవును' అని పేర్కొన్నారు. కాగా.. ట్రంప్ పర్యటనపై వైట్‌హౌస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలావుంటే ప్రముఖ ఊబకాయం మందుల ధరల తగ్గింపు లక్ష్యంగా పలు ఫార్మా కంపెనీలతో ట్రంప్ కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం గురించి వైట్‌హౌస్‌లో విలేకరులకు వివరిస్తుండగా.. అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ పక్కన ఉన్న.. ఓ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కార్యక్రమానికి కొంతసేపు అంతరాయం కలిగింది. పడిపోయిన వ్యక్తి నోవో నార్డిస్క్ ఎగ్జిక్యూటివ్ గోర్డాన్ ÷రైడ్లేగా తెలుస్తోంది. ఈ సంఘటనపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ మాట్లాడుతూ.. ఆయన స్పృహ తప్పారని వెల్లడించారు. వైట్‌హౌస్ వైద్యబృందం వెంటనే స్పందించి ఆయనకు చికిత్స అందించినట్లు తెలిపారు.

## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

### తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం

ఏఎం న్యూస్ / హైదరాబాద్,నవంబర్9:

ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి మద్దతిచ్చేందుకు తిరస్కరిస్తే.. ఆయన కంపెనీ నుంచి వైదొలగవచ్చని పేర్కొంది.



## డిడిఎఫ్ మెగా ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ డ్రైవ్ విజయవంతం

ఏ ఎం న్యూస్ ఓయూ:



డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్(డిడిఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం ఓయూ క్యాంపస్లోలోని శుభమస్తు కన్వెన్షన్ సెంటర్( నాస్టీచింగ్ ఫంక్షన్హాల్)లో మెగా ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. దీని ద్వారా నగరంలోని దాదాపు 25 వేల మందికి భోనాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఆర్. రఘురామ్రెడ్డి ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఇది కేవలం ఆహారాన్ని అందించడమే కాదు మనం గౌరవాన్ని పంచుతున్నామన్నారు. మనం ఆశను పునరుద్ధరిస్తున్నామన్నారు. మన సమాజాన్ని నిర్వహించే విలువను ధృవీకరిస్తున్నామన్నారు. సామూహిక కరుణ జీవనాలను మార్చగలదన్నారు. పౌరులు, కార్పోరేట్లు, విద్యార్థులు ఏకమైతే ప్రభావం అపారంగా ఉంటుంది అని పేర్కొన్నారు. సేవ అనేది దానం కాదు అది బాధ్యత అన్నారు. మరిన్ని సంస్థలు ఈ లాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఏసిపి జగన్, సామాజిక కార్యకర్త గండమల్ల ఆనంద్ గౌడ్, కవిత, వినయ్. డిడిఎఫ్ స్థాపకురాలు రెనీ గ్రేస్, 13 సంస్థల ప్రతినిధులు, 300 మంది వాలంటరీలు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ నేత అమిత్ భగేల్ వ్యాఖ్యలపై సింధీ ప్రజల ఆగ్రహం

### సికింద్రాబాద్‌లో సింధీ సమాజం ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ

ఏ ఎం న్యూస్ ఓయూ:




తమ సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఛత్తీస్‌గఢ్ జోహార్ పార్టీ నేత అమిత్ భగేల్ ను వెంటనే పార్టీ నుంచి బహి ష్కరించా లని, అతనిపై క్రిమినల్ కే సులు నమోదుచేయాలని సింధీ సమాజ్ ప్రతి నిధులు డిమాండ్ చేశారు. అమిత్ భగేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ సింధీ సమాజ్ భారీ ర్యాలీ నిర్వ హించారు. భగేల్ సింధీ సమా జాన్ని"పాకిస్తానీలు"గా అభి వర్ణించడం, వారి ఆరాధ్యదేవుడైన భగవాన్ ఝూలేలాల్ గు రించి అవమానకర వ్యా ఖ్యలు చేయడంపై సమాజం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు జంట నగరా ల సింధీ సమాజ్ క మ్యూనిటీ ప్రజలు ఆదివారం సికింద్రాబాద్ సింధీ భవన్ నుంచి ప్యారడైజ్ వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో పాల్గొన్న సింది కమ్యూనిటీ నేత లుమాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రసంగించారు. ర్యాలీలో పలువురు అమిత్ భ గేల్ ఫ్లెక్సీని చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే ప్రభుత్వం అతడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ దేశ జనాభాను బట్టి చూస్తే తాము తక్కువ శాతంగా ఉన్నప్పటికీ ట్యాక్స్ చెల్లింపులో అందరికంటే ముందు ఉన్నామని వారు తెలిపారు. దేశానికి స్వాతం త్య్రం రాకముందు నుంచే తాము భారత దేశంలో ఉంటు న్నా మని, అలాంటప్పు డు తమ ను పాకిస్తానీ లుగా పేర్కొనడం అవివేకం అని అన్నారు. తాము ఎవరి జోలికి వెళ్ళమని, తమ వ్యవహారాలు ఏంటో తాము చూసుకుం టామని అన్నారు. తమది అంతా శాంతిని కోరుకునే సమాజం అని, సింధీ కమ్యూనిటీ నాయకులు పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో సింధీ కమ్యూనిటీ ప్రెసిడెంట్ దీపక్ గబా, నాయ కులు సందీప్, జ్యోతి చెంచు లాని, రాజా మహారాజ్, చేత న, నీలం శివ?నాని, రిచా ఖాన్?వాణి, వందలాది మంది సింధీ సమాజ్ ప్రజలు పాల్గొ న్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఏ ఎం న్యూస్ ఓయూ:



గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తార్నాక స్ట్రీట్ నెంబర్ 10 లో దాదాపు 45 ఏళ్ల వయస్సున్న ఓ వ్యక్తి పడి ఉన్నాడు. దీనిపై స్థానికులు 100 నెంబర్కు ఫిర్యాదు చేశారు. దీంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. వెంటనే ఆ మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించారు. తార్నాక ప్రాంతంలో ఆ వ్యక్తి బెగ్గింగ్ చేస్తుంటాడనీ పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. మృతుడు పింక్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి పొట్టపై పుట్టుమచ్చ ఉంది.

## అభ్యర్థి వి.నవీన్ యాదవ్ కే ఓటు వేయండి: ఆదిలక్ష్మి

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



రెండు రోజులు కష్టపడి మూడు సంవత్సరాలు పని చేపించుకోవాలనుకుంటే చిన్నప్పటినుంచి కృష్ణా నగర్ బస్తి గురించి తెలిసిన, మన మధ్యలో తిరిగిన, నవనిర్మాణ సంస్థ ఏర్పాటు చేసి ఎంతో మంది కి సహాయం చేసిన, యువకుడు, విద్యావంతుడు, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లీ నియోజకవర్గ ప్రజలకు ముఖ్యంగా యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని ఓటర్లకు, శ్రీకృష్ణ నగర్ ప్రజలకు నేను కోరుతున్నానని సీనియర్ లీడర్ ఆదిలక్ష్మి అన్నారు. 11 వ తారీకు( నవంబర్ 2025) హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఏ.ఎం.న్యూస్. మీడియా ద్వారా మిమ్మల్ని (స్థానికులను) కోరుతున్నానని అన్నారు కృష్ణానగర్ లో సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రెండు రోజులు కష్టపడి మూడు సంవత్సరాలు పని చేపించుకోవాలంటే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ని గెలి పించాలని ఆదిలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో జలజ, కుమారి,మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ సారథి ఏనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు

-BCSF






**ఏ ఎం న్యూస్ ఓయూ:**
అలుపెరగని వీరుడు, ప్రజా సంక్షేమ రదసారధి, బీసీ 42% రిజర్వేషన్ కార్యాసాదకుడు, తెలంగాణ రైసింగ్ 2047 అపర భగీరదుడు, తెలంగాణ సూపరి పాలకుడు,నల్లమల్ల ముద్దు బిడ్డ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్బంగా బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మన బోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రివర్యులు కి భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, మంచిగా ఉండాలి అని వారికి మనోధైర్యం ఇవ్వాలి అని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రము ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని, అదేవిదంగా బీసీ రిజర్వేషన్ సాధన కోసం అఖిల పక్షం ను ఢిల్లీ కి తీసుకోని పోయి,పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు ను ప్రవేశ పెట్టే విధంగా రాహుల్ గాంధీ నాయకత్వం లో ప్రధాన మంత్రి పై ఒత్తిడి తీసుకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ప్రదానం గా కోరుతమున్నాము. తెలంగాణ రాష్ట్రము ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విదంగా, విద్యారంగంలో సమూల మార్పులు చేయాలని, రాబోయే కాలంలో జాబ్ క్యాలెండరు విడుదల చేయాలని వారు కోరారు. యూనివర్సిటీ లో అధ్యాపకులు నియామకం చేయాలని, ఫీజు రియంబర్స్ మెంట్ సాధ్యమైనంత వరకు విడుదల చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు భూషణ్, చేరాల వంశీ, నూకల మధు, సానబోయిన సంతోష్,అల్లి అంజన్ యాదవ్, సిద్దు యాదవ్,వెంబటి అభిలాష్, గణేష్, నిఖిల్, శశి, సాయి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బాచుపల్లి కేజిఆర్ కన్వెన్షన్‌లో పెళ్లి వేడుకలకు హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు..

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



నాయకులు కొండల్ రెడ్డి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి బాచుపల్లి లోని కె.జి.ఆర్ కన్వెన్షన్ లో జరిగిన వధువు శ్రేయ రెడ్డి వరుడు వాసుదేవ్ రిజ్వాని ల వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులను అభినందించి జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను ఎదుర్కొని ఆదర్శవంతమైన దంపతులుగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

## కూకట్పల్లిలో వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



కూకట్పల్లి శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వేముల వారి వివాహ వేడుకలో వధువు రచన, వరుడు పవన్ కుమార్‌ల వివాహ వేడుక కూకట్ పల్లీ నైనా కన్వెన్షన్‌లో జరిగింది. వేముల రామారావు ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వర రావు గురుస్వామి ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించినిండునూరేళ్లుసుఖసంతోషాలతోఆనందంగాఉండాలని ఆశీర్వదించారు.

## ఆల్విన్ కాలనీలో మహా నారాయణ సేవ అన్న సమారాధన కార్యక్రమం...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



ఆల్విన్ కాలనీ డివిజన్ లోని తులసివనం వద్ద సత్య సాయి బాబా వారి శత జయంతి మహోత్సవాల సందర్భంగా సత్య సాయి సేవా సంస్థల, మేడ్చల్ జిల్లా భాగ్యనగర్ సమితి వారు నిర్వహించిన మహా నారాయణ సేవా అన్న సమారాధన కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయిబాబా సమితి నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఆత్మీయ కలయిక, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివేకానంద ఉద్యానవనంలో మల్లాడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ కేంద్ర మంత్రివర్యులు డా. సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ భోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుదని, కార్తీక వనసమారాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తీక వనసమారాధనలు మనకు అందిస్తాయని అన్నారు. బ్రాహ్మణ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్థిక వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, ఎంవీఎస్. కైలాష్ నాథ్, ఎం.వి. రజిని, పి. వీణ, పి. జయసూర్య, పి. పార్వతి, కె. శంకరనారాయణ, కె. సుధాకర్, ఎం.శాంతి ప్రియా, ఎన్. రామకృష్ణ, ఎన్. లీలా తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ లెజెండరీ లీడర్ జార్జిరెడ్డి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడుదా..

జార్జిరెడ్డి PDSU పిలుపు..

**ఏ ఎం న్యూస్ ఓయూ:**







జార్జిరెడ్డి PDSU ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జార్జిరెడ్డి PDSU ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో జార్జిరెడ్డి PDSU జండాను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ .ఎస్.నాగేశ్వర రావు ఎగుర వేశారుఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కొండా.నాగేశ్వర రావు పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ ఉస్మా నియా యూనివర్సిటీ అరుణ తార జార్జిరెడ్డి ఆశయాల సాధన కు జార్జిరెడ్డి PDSU నిజాయితీగా పోరాడుతుందని అన్నారు. జార్జిరెడ్డి PDSU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ సంతాప తీర్మా నం ప్రకటించారు. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి జండా ఆవిష్కరణ కార్యక్రమ స్వాగతోపన్యాసం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడారు. జార్జిరెడ్డి PDSU జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా: సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (STSA) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ.అజయ్, స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (SSF) రాష్ట్ర అధ్యక్షులు చాగంటి రాజేష్, బి.సి. స్టూడెంట్ ఫెడరేషన్ (BCSF) రాష్ట్ర అధ్యక్షులు కమ్మనబోయిన సైదులు, ఓయు జాక్ నేతలు కొత్తపల్లి తిరుపతి, భీమా నాయక్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (SSF) రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, స్వేరో స్టూడెంట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ నవీన్, SFI ఓయూ కార్యదర్శి అజయ్, రాష్ట్ర నాయకులు వినోద్, జాతీయ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చీరాల వంశీ,తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర నాయకులు నూకల మధు, జనసేన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు వినోద్ తది తరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి PDSU గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, జిల్లా కోశాధికారి ధనుష్, జిల్లా నాయకులు నవ్య సరస్వతి,మమత, ఓయూ నాయకులు సంతోష్, రంజిత్, తిరుపతి, కార్తీక్, మధు, హరీష్,శ్రీకాంత్,భగత్,పవన్, నజీర్,వినీల్,ఎం.కార్తీక్,వెంకటేష్, శ్రీను, శశాంక్,శ్రవణ్, వీరబాబు, దిలీప్,వినీత్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..



## మాణిక్యేశ్వరి నగర్‌లో ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

**ఏ ఎం న్యూస్ ఓయూ:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్ నియోజక వర్గ ఇంచార్జి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అదం సంతోష్ కుమార్ మణికేశ్వర్ నగర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం దిశగా ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్, బ్రహ్మాజీ లింగయ్య, జి వెంకటేష్, వరికుప్పల రవి, ఎస్ అశోక్, పి కుమార్, కె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ కూతురు చుక్క లతకు ఓయూ నుంచి డాక్టరేట్

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో " రీసెర్చ్ స్కాలర్స్ ఆస్పిరేషన్స్, జాబ్ అపోర్చునిటీస్ అండ్ ఎడ్యుకేషనల్ వేస్టేజీ- ఏ కంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను చుక్క లతకు ఓయూ పరీక్షల విభాగం డాక్టరేటును ప్రకటించింది. కరీంనగర్ ఉస్మాన్ పుర చెందిన చుక్క నరసయ్య పోచమ్మ, దంపతుల కూతురు లత. తల్లి గర్భంలో ఉండగానే లత తండ్రి నరసయ్య మరణించగా తల్లి పోచమ్మ స్వీపర్‌గా పనిచేస్తూ లతను చదివించింది. తన తల్లి ఆశయం తో పాటు తన ఆకాంక్షల మేరకు చుక్క లత చిన్ననాటి నుంచి ఇష్టంతో కష్టపడి చదువుతూ నాలు గు పీజీ కోర్సులతోపాటు ఒక బిఈడి కోర్సును పూర్తి చేసి ఓయూ సోషియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ కోర్సును కూడా పూర్తిచేసి డాక్టరేట్ ను సాధించింది. పీహెచ్డీ కోర్స్ చేస్తున్న క్రమంలోనే తన తల్లి క్యాన్సర్ బారిన పడి మరణించింది. అయినప్పటికీ అధైర్య పడకుండా మొక్క వోని దీక్షతో పరిశోధన పూర్తిచేసి చుక్క లత డాక్టరేట్ ను పొందింది. తన పరిశోధనకు సహకరిం చిన ఓయూ సోషియాలజీ విభాగం అధ్యాపకులు, ఇతర మిత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ ను తల్లిదండ్రులైన చుక్క నరసయ్య పోచమ్మలకు అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ లత తెలిపారు.

## మూలం సంతకు విశేష స్పందన

**ఏ ఎం న్యూస్ ఓయూ:**






సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్, గ్రామభారతి సంయుక్త ఆధ్వర్యంలో తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో శనివారం 17వ మూలం సంతను నిర్వహించారు. అంతకంటే ముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మర్రి రవీందర్రెడ్డి, సుదర్శన్రెడ్డి, వసంతారెడ్డి, గ్రామభారతి ప్రతినిధి ఊట్కూరి లింగం తదితరులు హాజరై మూలం సంతను ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి రైతులు, చేతి వృత్తుల వారు 500 రకాలైన గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులతో దాదాపు 100కి పైగా స్టాల్స్ను ఏర్పాటు చేశారు. ప్రకృతి ప్రేమికులు, రైతు వినియోగదారులు అధిక సంఖ్యలో మూలం సంతను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ మూర్తి, ఏవి రావు, మురళీధర్, ప్రభాకర్రెడ్డి, ఆకుతోట రామారావు, కరుణాకర్, శివకుమార్, సీఎస్ఆర్ ఫౌండేషన్ మర్రి కృష్ణ, మూలం సంత కోఆర్డినేటర్ బొమ్మకంటి మల్లేషం, ఫౌండేషన్ సభ్యులు జ్యోతి, హేమ,శేఖర్ తదితరులున్నారు.

## ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఏ ఎం న్యూస్ ఓయూ:**



ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేళ్లలో జరగని అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి 22 నెలల కాలంలో చేసి చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు 70000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీలైనంత తొందరలో ఖాళీలను భర్తీ చేస్తానని మాట కూడా రేవంత్ రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు. అలాగేగతంలో ఓయూలో పర్యటించినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఓయూ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భీమ్ రావు నాయక్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్, అరుణ్, కరుణాకర్, రమేష్, రాజేందర్, శివ, ప్రణయ్, శ్రీనివాస్,సంతోష్, మహేష్, నరేష్,బాలు,కుమార్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తున్న పాలనాదక్షుడు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలిస్తున్న ప్రజానాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యం, తెగింపు, ప్రజల పట్ల ప్రేమ తెలంగాణకు కొత్త ఊపునిచ్చిందనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్న మార్గం యువతకు స్ఫూర్తి, ప్రజలకు ఆశ అన్నారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్పల్లి బిజెపి కార్యాలయం వద్ద వందేమాతర గీతం ఆలపించిన బిజెపి శ్రేణులు...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గీతం పాత్రను దృష్టిలో ఉంచుకొని, జాతీయ గీతం వందేమాతరం స్వరపరిచి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు అక్టోబర్ 1' వ తేదీ నుంచి దేశం నలుమూల సామూహిక వందేమాతరం గీతాలాపన చేస్తున్న నేపథ్యంలో కూకట్ పల్లీ నియోజకవర్గం బీజేపీ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లి బీజేపీ కార్యాలయ ప్రాంగణం లో జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి వందేమాతరం జాతీయ సామూహిక కార్యక్రమంలో పాల్గొని గీతాలపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన ప్రేరణామూర్తి అని పేర్కొన్నారు. ఈ గీతం ద్వారా స్వదేశీ ఉద్యమం ఉత్సాహభరితంగా సాగిందని, తల్లిదేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్శనపల్లి సూర్యారావు, కన్వీనర్ శ్రీకర్ రావు,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, కూకట్‌పల్లీ నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు పాల్గొన్నారు

